'జగనన్న సురక్ష'తో సమస్యల పరిష్కారం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



గంభీరంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనతో అమలవుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా దీర్ఘకాలంగా ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంభీరం, వెల్లంకి పంచాయతీల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిపొందిన వారికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాల తోపాటు ఆరోగ్యశ్రీ, రైసు కార్డులు పొందడానికి ప్రజలు గతంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. దీంతో అలాంటి పత్రాలు లేక చాలా మంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గుర్తించారన్నారు. ఈ మేరకు జగనన్న సురక్ష ద్వారా అలాంటి వారికి మేలు చేయాలని సంకల్పించి అధికారులు, వలంటీర్లను ఇంటికే పంపించి ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నారని వివరించారు. ఎటువంటి రుసుము తీసుకోకుండా అన్ని రకాల పత్రాలను ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందలేక ఎవరైనా మిగిలిపోతే ఈ నెల 20 వరకూ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. వీటి ద్వారా చాలా మంది పింఛన్లు, రేషను కార్డులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లబ్ధి పొందడానికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను మరిచి పొరపాటున చంద్రబాబుని బలపరిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉన్న గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను నిర్వీర్యం చేసి గతంలో వలే దోపిడీకి టీడీపీ నాయకులు తెరలేపుతారని వివరించారు. దీనివల్ల సంక్షేమ పథకాలు నిలిచిపోయి పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వివరించారు.

సినిమా డైలాగులతో ప్రయోజనం శూన్యం

పేదలకు అన్ని రకాలుగా సాయం చేయడానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తుంటే పవన్ కల్యాణ్ మాత్రం ఊరూరా తిరుగుతూ సినిమా డైలాగ్‌లు చెబుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. సినిమా డైలాగ్‌లతో పేదల కడుపు నిండుతుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెల్లంకిలో రూ.18 కోట్లు, గంభీరంలో రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వెల్లంకిలో 229 మందికి, గంభీరంలో 225 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌చార్జి పూర్ణిమా దేవి, మండల ప్రత్యేకాధికారి సత్యపద్మ, తహసీల్దార్ ఎల్.రామారావు, ఎంపీడీవో అడపా లవరాజు, ఇన్‌చార్జి ఈవో పీఆర్డీ కరుణాకర రావు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీలు బొట్టా ధనలక్ష్మి, పాండ్రింకి శ్రీను, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, నాయకులు కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, పిన్నింటి వెంకటరమణ, కాకర వెంకట రమణ, కంచరాపు శ్రీనివాసరావు, పడాల రాము, చెన్నా సత్యం, బొట్టా రామకృష్ణ, బోయి వెంకట రమణ, బోయి వెంకటరమణ, తోనంగి అప్పారావు రెడ్డి, ఇలిపిల్లి నరిసింగరావు, కోరాడ ముసిలి నాయుడు, చంద్ర మౌళి, ఉప్పాడ సూరిబాబు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ఎంతో మేలు

భీమునిపట్నం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మజ్జివలసలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి సంక్షేమ పథకాలతోపాటు ఇతర పనులు జరగక ఎవరూ ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ఇప్పటికే 99 శాతం మందికి పథకాలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి వాసురాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, సర్పంచ్ తుపాకుల ఆదిలక్ష్మి, సరగడ రఘునాథరెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరం



హరిత ప్రాజెక్టు వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వార్వా సభ్యులు

మధురవాడ: అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల రహిత దినం సందర్భంగా విశాఖపట్నం అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (వార్వా) ఆధ్వర్యంలో మధురవాడ ఐటీ సెజ్ సమీపంలోని వుడా హరిత అపార్ట్‌మెంట్స్ వద్ద సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్వా సభ్యులు, హరిత వాసులు ప్లాస్టిక్ వల్ల ఎదురయ్యే అనర్థాలపై వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మానవాళి, జీవరాశికి అత్యంత ప్రమాదకరమని, దానిని శాస్త్రీయ పద్ధతిలో నాశనం చేయాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు జీవీఎంసీ కఠిన చర్యలు తీసుకోవాలని వార్వా ప్రధాన కార్యదర్శి బీబీ గణేష్ కోరారు. కార్యక్రమంలో నివాస్ ప్రధాన కార్యదర్శి పిట్ట నారాయణ మూర్తి, జీవీఎంసీ మధురవాడ జోన్ అధ్యక్షుడు సీహెచ్ గోవింద రావు, హరిత గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్.మాధవిరాణి, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఏఎస్ రెడ్డి, పి.బుల్లిబాబు, తనూజ, పుష్పలత, సుదర్శనరావు, మాజీ కార్పొరేటర్ ఆర్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పూర్తయిన మెట్ల మార్గం



శ్రీవారి కొండకు చేరుకునేందుకు పూర్తయిన మెట్ల నిర్మాణం

కొమ్మాది: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకునేందుకు కొండ దిగువ నుంచి మెట్ల మార్గం నిర్మాణం పూర్తయిపోయింది. 240 మెట్లు, మధ్యమధ్యలో ప్లాట్‌ఫారమ్, భక్తులకు ఎండ, వాన నుంచి ఇబ్బంది కలగకుండా పైకప్పు ఏర్పాటు చేశారు. శ్రావణ మాసంలో ఈ మార్గాన్ని అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ఏఈవో జగన్‌మోహనాచార్యులు తెలిపారు.

విగ్రహాల ఆవిష్కరణ నేడు



ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న మల్లుదొర, గంటం దొర విగ్రహాలు

కొమ్మాది: రుషికొండలో గల గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణా భవన్ ప్రాంగణంలో మల్లుదొర, గంటం దొర విగ్రహాలు సిద్ధమయ్యాయి. వీటిని మన్యం దొర అల్లూరి సీతారామరాజు 156వ జయంతిని పురస్కరించుకుని డిప్యూటీ సీఎం రాజన్న దొర మంగళవారం ఆవిష్కరించనున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చిన్నబాబు తెలిపారు.

ఉత్సాహంగా సౌమ్యగిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణకు బయలుదేరుతున్న భక్తులు

భీమునిపట్నం: గురు పౌర్ణమి సందర్భంగా నర్సింహస్వామి ఆలయం ఉన్న సౌమ్య గిరి ప్రదక్షిణ సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా ప్రధాన అర్చకులు ఆర్.సింగరాచార్యులు ఆలయ మెట్ల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో గిరి ప్రదక్షిణకు బయలుదేరారు. మార్గ మధ్యలో ఉగ్ర నర్సింహస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు చేశారు.

విత్తన బంతులతో హరితవనం



అవగాహన కల్పిస్తున్న ట్రస్ట్ సభ్యులు

కొమ్మాది: పర్యావరణ పరిరక్షణ కోసం అందరం కలిసి విత్తన బంతులతో హరిత వనాన్ని సృష్టిద్దామని మహావీర్ ఇంటర్నేషనల్ లేడీస్ ట్రస్ట్ చైర్‌పర్సన్ సునీత పిలుపునిచ్చారు. భీమిలి బీచ్ రోడ్ తొట్లకొండపై సోమవారం 70 రకాల విత్తనాలతో తయారు చేసిన 18 వేల సీడ్ బాల్స్‌ను ఈ ప్రాంతంలో జల్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేసవిలో అత్యధికంగా ఉష్ణోగ్రతను చూశామన్నారు. దీనిని నియంత్రించాలంటే విస్తారంగా మొక్కలు నాటాలన్నారు. విత్తన బంతుల ద్వారా సామాజిక వర్షాలు పెంచుతున్నామని, వాతావరణంలో ప్రస్తుతం 21 శాతం ఆక్సిజన్ ఉందని, దానిని 23.5 శాతానికి పెంచుతామని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి కోరారు. అదే విధంగా ఈకో వైజాగ్‌ను జయప్రదం చేయాలని, నో ప్లాస్టిక్ వైజాగ్‌కు సహకరించాలని కోరారు. జీవీ రత్నం, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

హామీలన్నీ సీఎం జగన్ నెరవేర్చారు..



మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 2వ వార్డు పరిధి చిల్లపేటలో వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శిల్ల సరళారాణి ఆధ్వర్యంలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ముఖ్యమంత్రీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని... సీఎం జగన్ మాత్రం ఎన్ని అడ్డంకులు, సమస్యలు వచ్చినా హామీలన్నీ నెరవేర్చారని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలూ ఎంతో సంతోషంగా ఉన్నారని, దీన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని, రానురాను స్థాయి దిగజార్చుకుని మాట్లాడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందని, అందువల్లే తాము ఎంతో ధైర్యంగా అందరి ఇళ్లకు వెళ్తున్నామన్నారు. అర్హులందరికీ మరింత మంచి చేయడానికి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజందరికీ తమకు జరిగిన మంచి తెలుసని, ఈ మేలును ఎవరూ మరువరని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా భారీ మెజారిటీతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి, సీఎంగా జగన్‌ను ఎన్నుకోవడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు భాస్కరరెడ్డి, సిల్ల వంశీరెడ్డి, అక్కరమాని మంగరాజు, కొప్పల రమేష్, అక్కరమాని రామునాయుడు, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, తహసీల్దార్ కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులకు గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి

పీఎం పాలెం: జాతీయ రహదారిపై మధురవాడ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు గాయాలపాలయ్యారు. ఇందుకు సంబంధించి పీఎంపాలెం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధురవాడ మండల కాలనీకి చెందిన ఎస్.రాజేష్(15) 9వ తరగతి, కె.సుశాంత్(16) 10వ తరగతి, ఎం.దినేష్ (12) 7వ తరగతి చదువుతున్నారు. సోమవారం ఉదయం 8.15 గంటల ప్రాంతంలో పాఠశాలకు బయలుదేరిన వీరు మధురవాడ బస్టాపు వద్ద జాతీయ రహదారి దాటుతుండగా ఆనందపురం వైపు నుంచి నగరంలోకి వస్తున్న గుర్తు తెలియని ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది. అనంతరం వాహనదారుడు పరారయ్యాడు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రంగా, ఒకరికి స్వల్పంగా గాయలయ్యాయి. ప్రస్తుతం వీరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శ్మశానవాటికలో వసతులు కల్పించండి



పీపీ 1 కాలనీలో తాగునీటి సమస్యపై ఫిర్యాదు చేస్తున్న కాలనీ వాసులు

మధురవాడ: జీవీఎంసీ 6వ వార్డు రేవళ్లపాలెం శ్మశాన వాటికలో సదుపాయాలు కల్పించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు పిళ్లా రమణ తదతరులు జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మికి వినతిపత్రం ఇచ్చారు. గిరి ప్రదక్షిణ కారణంగా సోమవారం 'స్పందన' కార్యక్రమం రద్దు అయినప్పటికీ ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రేవళ్లపాలెం శ్మశాన వాటికలో కనీసం నీటి సౌకర్యం లేదని, సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్ల నుంచి వచ్చే మురుగు నీరు పారుదలకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. బోయిపాలెం సమీపంలోని జేఎన్ఎన్‌యూఆర్ఎమ్ పీపీ 1 కాలనీలో 15, 16 బ్లాకులకు సిబ్బంది తాగునీరు నిలుపుదల చేశారని, నెల రోజుల నుంచి కుళాయి రాక ఇబ్బందులు పడుతున్నట్లు శంకర్, లక్ష్మి, బుజ్జమ్మ తదితరులు వాపోయారు. బక్కన్నపాలెం సమీపంలో సౌండ్ అండ్ సౌండ్ లే అవుట్ నుంచి మురుగు నీరు తరలించడానికి యునికోడ్ ఎస్టేట్స్ అపార్ట్‌మెంట్ మెయిన్ గేట్ ముందు గొయ్యి తవ్వారని... దానివల్ల చిన్న వర్షం కురిసినా నీరు నిల్వ ఉండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అపార్ట్‌మెంట్ వాసులు వాపోయారు. ఇలా పలు ప్రాంతాల వారు ఇచ్చిన అర్జీలు జెడ్సీ స్వీకరించి, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం



రమేష్ (ఫైల్)

ఆనందపురం : మండలంలోని వెల్లంకి వద్ద సర్వీసు రోడ్డులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ నరిసింహమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కరిణాల రమేష్ (36) భార్య శారదతో కలిసి ఆరిలోవలో నివసిస్తున్నారు. రమేష్ సవరవిల్లికి సమీపంలో గల సన్‌రేలో సబ్ కాంట్రాక్టరు వద్ద సివిల్ ఇంజినీరుగా పని చేస్తున్నాడు. రోజూ బైక్‌పై సన్‌రేకు వెళ్తూ అక్కడ విధులు నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం బైక్‌పై విధులకు వెళ్లాడు. అక్కడ నుంచి రాత్రి తిరిగి వస్తుండగా వెల్లంకి సర్వీసు రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొని పరారయింది. ఈ ప్రమాదంలో రమేష్ తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు ఎస్ఐ నరిసింహమూర్తి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. రమేష్ భార్య శారద నగరంలోని ఆదర్శనగర్ వార్డు సచివాలయంలో మహిళా పోలీసుగా పని చేస్తున్నారు.

వెలమలు మరింత ఐక్యంగా ఉండాలి



రాంబాబును సత్కరిస్తున్న నాయుడుబాబు తదితరులు

మధురవాడ: వెలమలంతా మరింత ఐక్యంగా ఉండాలని ఉత్తరాంధ్ర వెలమ సంఘం మాజీ అధ్యక్షుడు నరవ రాంబాబు అన్నారు. మధురవాడ ఐటీ సెజ్ సమీపంలో గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యాలయాన్ని సోమవారం ఆయన మాజీ పీపీ పీఎస్ నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో అన్ని రకాలుగా వెనుకబడిన వారికి సహాయ సహకారాలు అందిస్తూ మరింత అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మధురవాడ గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చలుమూరి నాయుడు బాబు, ప్రధాన కార్యదర్శి దొగ్గ.దుర్గాప్రసాద్, సిరిపరపు గౌరీ శంకర్, గౌరవాధ్యక్షుడు బండారు అనీల్ కుమార్, ఉపాధ్యక్షులు సూరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



ఏపీ శిల్పారామాల సీఈవో శ్యామ్ సుందరరెడ్డికి చిత్రపటం అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



పూజలు చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు గిరిబాబు, తదితరులు



శాకంబరిగా పోలమాంబ



అన్నాభిషేకం తర్వాత సాయినాథుడు



డ్రైవర్స్ కాలనీలో సాయినాథునికి అన్నాభిషేకం చేస్తున్న భక్తులు

మధురవాడ: గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొమ్మాది జంక్షన్ సమీప డ్రైవర్స్ కాలనీలోని శ్రీ షిరిడీ సాయి మందిరంలో కమిటీ అధ్యక్షుడు పీవీ రమణమూర్తి ఆధ్వర్యంలో అన్నాభిషేకం నిర్వహించారు. అన్నప్రసాద పంపిణీని మొల్లి లక్ష్మణరావు, రమణ ప్రారంభించారు.

- చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయం ప్రాంగణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ షిర్డీ సాయినాథ సహిత దుర్గాలమ్మ ఆలయంలో క్షీరాభిషేకం, పంచామృత సుగంధ ద్రవ్యాలు, అన్నంతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బాబాకి ప్రత్యేక అలంకరణ చేశారు. మధ్యాహ్నం సుమారు 4 వేల మందికి అన్నసంతర్పణ చేశారు. పీవీ రమణమూర్తి కుటుంబ సభ్యులు, ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు, పీవీజీ అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్లా శ్రీనివాసరావు, దుక్క వరం, పీస.రమణ, పోతిన పైడిరాజు ప్రారంభించారు.
- మిథిలాపురి వుడా కాలనీలోని శ్రీ షిరిడీ సాయినాథ ద్యాన మందిరంలో వైఎస్సార్‌సీపీ 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, వ్యవస్థాపక ధర్మకర్త తాడికొండ వెంకటరమణ, పునర్నిర్మాణకర్త గొట్టిపాటి వెంకటరమణబాబు, వేదుల బదిరీనాథ మూర్తి, ముళ్లపూడి వెంకటదుర్గాప్రసాద్ పూజలు, అన్నాభిషేకాలు చేశారు.
- స్వతంత్రనగర్‌లోని సాయి మందిరంలో అర్చకులు కాళిదాసు క్షీరాభిషేకం చేయించారు. కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, పిళ్లా వెంకటరావు, మొల్లి లక్ష్మణరావు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, వైఎస్సార్‌సీపీ 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు.

సాయిబాబాకి శిల్పారామాల సీఈవో పూజలు

మధురవాడ: గురుపౌర్ణమిని పురస్కరించుకుని చంద్రంపాలెం జాతర గట్టుపై వెలసిన శ్రీ దుర్గాలమ్మ ఆలయం ప్రాంగణంలో గల సాయిబాబాకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిల్పారామాలు సీఈవో డి.శ్యామ్ సుందరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, సింహాచలం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా పోతురాజు, పిళ్లా రాములు అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో మధురవాడ శిల్పారామం అధికారి విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

భీమునిపట్నం: చిట్టివలస కొండపేట వద్దనున్న యోగానంద మందిరంలో గురుమాత పత్రి ఎల్లయ్యమ్మ ఆధ్వర్యంలో గరుపౌర్ణమి నిర్వహించి అన్నదానం చేశారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పత్రి శివానంద, పార్వతీపురం ఎస్ఐ పి.దివాకర్, కాళ్ల శ్రీనివాస్, వి.రమేష్‌బుబు పాల్గొన్నారు.

కొమ్మాది: కె.నగరపాలెంలో గల షిరిడీ సాయి మందిరంలో, రుషికొండ పోలమాంబ ఆలయంలో అమ్మవారిని కూరగాయలతో శాకంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఎండాడలోని షిరిడీ సాయి మందిరంలో అన్నాభిషేకం నిర్వహించారు.

పద్మనాభం: కొత్త కొవ్వాడలో దంతులూరి అప్పలరాజు, రుక్మిణి జ్ఞాపకార్థం వారి కుమారులు గతంలో నిర్మించిన షిర్డీ సాయి మందిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, గంధవరం సర్పంచ్ జి.వి.కె.కె.వర్మ, వైఎస్సార్ సీపీ నాయకుడు కోన వెంకట బాల సింహాచలం దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం 2,500 మందికి అన్నదానం చేశారు. శేరిఖండంలోని షిర్డీ సాయి మందిరంలో పంచామృత, విభూది అభిషేకాలు, కాగడి హారతి నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సంగు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : AT VISAKHAPATNAM
O.S.No. 166/2010

Between:
Smt. Datla Padmavathi Amma and 2 others .....Plaintiffs

And :
1. Nukada Jansilakshmi (Died)
2. Kanna Deva Kumar
3. Lakshmi Narasimha Co-operative House Building Society, Visakhapatnam
4. Kanna Giri Raju ..... Defendants

To,
D-4)Kanna Giri Raju, Father's name not known, R/o. MIG-1-412, Pothina Mallayya Palem, H.B. Colony, Visakhapatnam - 41

NOTICE TO THE 4th DEFENDANT IN O.S. 166/2010 ON THE FILE OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, VISAKHAPATNAM THROUGH PAPER PUBLICATION

Please take notice that the above suit was filed by the plaintiffs against Nukada Jansilakshmi and 2 others and subsequently, since the 1st defendant died during the pendency of the suit, you were added as 4th defendant and the same stands posted to **17-07-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear in the above court either in person or through an advocate on **17-07-2023 at 10-30 A.M.,** in default of your appearance on that day, the matter will be determined in your absence.

(By Order of the Court)

Visakhapatnam
Date: 30-06-2023

G.RAMA CHANDRA RAJU
Advocate
D.No. 13-2-11, Flat No.1, Garuda Enclave, Anthony Nagar Road, Dandu Bazar, Visakhapatnam-2
Cell: 9440334813

నేడు సేవా రథం ప్రారంభం

భీమునిపట్నం: కీతిన్‌పేట వద్దనున్న సన్‌స్కూల్ సమీపంలో మంగళవారం డీసీఆర్ సేవా రథం ప్రారంభించనున్నారు. తగరపువలసకు చెందిన దుర్గాశేఖర్ దంపతుల దీన్ని అందిస్తున్నారు. దీనిద్వారా సమీపంలోని వివిధ శుభ కార్యక్రమాల్లో మిగిలిన ఆహార పదార్థాలను సేకరించి వాటిని యాచకులు, పేదలకు అందిస్తారు. భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనుండగా పోలీస్ ఐజీ ఎల్‌కేవీ రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు.

నేటి నుంచి జగనన్న సురక్ష క్యాంపులు

పద్మనాభం: మండలంలో ఈ నెల 4వ తేదీ నుంచి 22 వరకు జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 4న కృష్ణాపురం, పద్మనాభం, 7న పాండ్రంగి, రేవిడి, 11న బి.ఆర్.తాళ్లవలస, కోరాడ, 13న నేరేళ్లవలస, ఐనాడ, 15న రెడ్డిపల్లి, తునివలస, 18న బాందేవుపురం, మద్ది, 20న కొవ్వాడ, గంధవరం, 22న పొట్నూరు, అనంతవరంలో శిబిరాలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

ఏఈల బాధ్యతల స్వీకరణ

మధురవాడ: జీవీఎంసీ జోన్ – 2కి ఇద్దరు ఏఈలు కొత్తగా వచ్చి బాధ్యతలు చేపట్టగా ఇక్కడ పనిచేసిన విద్యుత్ శాఖ ఏఈ స్రవంతి బదిలీ అయ్యారు. ఇటీవల మెయిన్ ఆఫీసు నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చిన ఎమ్.అన్నం నాయుడుకు 5, 6, 7 వార్డుల బాధ్యతలు అప్పగించారు. గతంలో రిటైర్ అయిన ఏఈని మళ్లీ విధుల్లోకి తీసుకుని 8, 9 వార్డుల బాధ్యతలు అప్పగించారు. 5, 6, 7, 8, 9 వార్డుల వర్క్స్ బాధ్యతలు నిర్వహించిన ఎమ్.వెంకటరావుకి 10, 11 వార్డుల బాధ్యతలు అప్పగించామని జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి చెప్పారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

ఆనందపురం : విద్యుత్ లైన్లకు మరమ్మతుల దృష్ట్యా మంగళవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల ఏఈఈ సురేష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. లొడగలవాని పాలెం, సీతంపాలెం, జగ్గరాజుపాలెం, పందలపాక, యాతపేట తదితర ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకూ విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని సురేష్ కోరారు.